# క్రైం కౌంటర్

website:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 102 గుంటూరు, సోమవారం 22 - 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## జగన్‌కు కేసీఆర్ బర్త్ డే విషెస్..

### కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన గులాబీ బాస్!



**డిసెంబర్ 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ కీలక సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజకీయంగా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మాజీ సీఎం, వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఉభయ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు, గతంలో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేస్తూ ఆయన ఈ గ్రీటింగ్స్ పంపారు. రాజకీయాలకు అతీతంగా జగన్ పట్ల ఆయన ప్రదర్శించిన ఈ ఆత్మీయత సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కేసీఆర్ ఘాటుగా స్పందిస్తూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ప్రజల కోసం ఒక్క సరైన పాలసీని కూడా తీసుకురాలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఏకైక విధానం కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమేనని ఆయన ఆరోపించారు. సామాన్య ప్రజల అవసరాలను పక్కన పెట్టి, కేవలం భూముల క్రయవిక్రయాలు మరియు రియల్ ఎస్టేట్ రంగంపైనే సర్కారు దృష్టి సారించిందని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ పథకం అమలు తీరుపై కూడా కేసీఆర్ తనదైన శైలిలో స్పందించారు. తాను

2 లో

# టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరే

# అధికారికంగా ప్రకటన





**అమరావతి, డిసెంబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగు తమ్ముళ్లు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న టీడీపీ కొత్త జిల్లా అధ్యక్షుల జాబితా ఎట్టకేలకు విడుదలైంది. గ్రామ, మండల, జిల్లాల వారీగా కమిటీల నియామకం పూర్తైనప్పటికీ.. జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఎంపిక మాత్రం గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తోంది. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుల పేర్లు ఎట్టకేలకు ఖరారు అయ్యాయి . లోక్‌సభ నియోజకవర్గాల వారీగా టీడీపీ జిల్లా అధ్యక్షుల పేర్లను, ప్రధాన కార్యదర్శులను ఆ పార్టీ ప్రకటించింది. ఈ జాబితాకు అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా ఆమోదం తెలిపారు. దీంతో టీడీపీ అధిష్టానం కొత్త జిల్లా అధ్యక్షుల పేర్లను అధికారికంగా ప్రకటించింది.

జిల్లా అధ్యక్షుల నియామకం కోసం టీడీపీ అధిష్టానం త్రీమెన్ కమిటీలను సైతం ఏర్పాటు చేసింది. ఈ త్రీమెన్ కమిటీలు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యకర్తలు, నేతల అభిప్రాయాలను సేకరించాయి. అనంతరం పార్టీ అధిష్టానానికి నివేదికలు సమర్పించాయి. త్రీమెన్ కమిటీల నివేదికలపై ఇటీవల చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ నివేదికలను పరిశీలించిన అనంతరం.. జిల్లా అధ్యక్షుల ఎంపికపై చంద్రబాబు ఓ క్లారిటీకి వచ్చినట్లు తెలిసింది. ఇటీవలే కొంతమందికి ఫోన్లు కూడా చేసి ఈ విషయాన్ని తెలియజేశారంటూ వార్తలు వచ్చాయి. అలాగే ఓ జాబితా కూడా సోషల్ మీడియా, ప్రధాన మీడియాలో చక్కర్లు కొట్టింది. అయితే టీడీపీ అధిష్టానం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. దీంతో సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది.

అయితే ఈ సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడింది. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా కొత్త జిల్లా అధ్యక్షులను టీడీపీ అధికారికంగా ప్రకటించింది. సామాజిక వర్గ సమీకరణాలు, పార్టీ పట్ల విధేయత, సామర్థ్యం, అనుభవం వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం.. చంద్రబాబు నాయుడు ఈ జాబితాను ఖరారు చేసినట్లు సమాచారం. మొత్తం 25 లోక్‌సభ నియోజకవర్గాలకు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ప్రకటించారు. ఇటీవల వైరల్ అయిన జాబితాలోని మెజారిటీ పేర్లు ఇందులో ఉన్నాయి. అయితే అనంతపురం లోక్‌సభ (జిల్లా) టీడీపీ అధ్యక్షుడి పేరు మాత్రం ఆఖర్లో మారినట్లు సమాచారం. ఇటీవల బయటకు వచ్చిన జాబితాలో అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేరు ఖరారైనట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా అధికారికంగా ప్రకటించిన జాబితాలో మాత్రం అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పూల నాగరాజుకు అవకాశం ఇచ్చారు.

## యోగి ట్రీట్మెంట్ కావాలి..

### సత్యకుమార్ షాకింగ్ కామెంట్స్



**కాకినాడ, డిసెంబర్ 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్లు ఏపీలో యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్ కావాలని చెప్పుకొచ్చారు. వైసీపీ రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ.. దానిని పూర్తిగా తొలగించాలని విమర్శించారు. రాజమండ్రి గోరక్షణపేట సెంటర్‌లో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ, భారీ బహిరంగ సభ ఇవాళ(ఆదివారం) జరిగింది. ఈ సభలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కొందరు వ్యవస్థలో లొసుగులను ఉపయోగించి పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ మాజీ మంత్రులు తనపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ధ్వజమెత్తారు.

తాను పుట్టినా, చనిపోయినా బీజేపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల విషయంలో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరెస్టు చేస్తామని... ఆ పార్టీ నేతలు అంటున్నారని ఎప్పుడో కాదు, ఇప్పుడు కోర్టుకి వెళ్లి అరెస్టు చేయించవచ్చు కదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో పిల్లలకు హెల్త్ డిజిటల్ రికార్డు మెయింటైన్ చేస్తున్నామని వివరించారు. సర్వే చేసి అవసరమైన వాళ్లకు ట్రీట్మెంట్ అందిస్తామని తెలిపారు. కోర్టులకు వెళ్లి మొట్టికాయలు తిన్నా వైసీపీ నాయకుల్లో మార్పు రాదని విమర్శించారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు అంతులేని అవినీతికి పాల్పడ్డారని ఆక్షేపించారు మంత్రి సత్యకుమార్ యాదవ్.

2014లో చంద్రబాబు, మోదీ

2 లో

### జగన్‌కు సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

**అమరావతి, డిసెంబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ జగన్ 53వ జన్మదినం సందర్భంగా చంద్రబాబు ఎక్స్ (ట్విట్టర్)లో ఒక సందేశం పోస్ట్ చేశారు. 'శ్రీ వైఎస్ జగన్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన దీర్ఘాయుష్షుతో, ఆరోగ్యంగా జీవించాలని కోరుకుంటున్నాను' అని చంద్రబాబు కాంక్షించారు. 2024

2 లో



## సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేశ్ హామీ



**మంగళగిరి సిటీ, డిసెంబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం 79వ రోజు ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. వారి సమస్యలను సావధానంగా విన్న లోకేశ్ పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్‌ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్‌ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని, వైసీ పీ హయాంలో ఆ సర్క్యులర్‌ను అమలు చేయకపోవడంతో తీ వ్రంగా నష్టపోయామని వాపో యారు. టీడీపీ సానుభూతిపరులమనే కక్షతో వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యే కాపు రామ చంద్రరావు ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్లా బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైసీపీకి చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలేనికి చెందిన ఎం.శారదాంబ, ఎం.సునీత కోరారు.

## మార్గదర్శకాలు జారీ




**అమరావతి, డిసెంబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లను సులభతరం చేసిన సంగతి తెలిసిందే. నామమాత్రమైన స్టాంప్ డ్యూటీతో వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఏపీ ప్రభుత్వం ప్రస్తుతం అవకాశం కల్పిస్తోంది. ఈ నేపథ్యంలోనే

2 లో

## ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన..

**అమరావతి, డిసెంబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్):** 2026 జూన్ నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం రోజున సీఎం చంద్రబాబు అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో పర్యటించారు. తాళ్లపాలెంలో జరిగిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. వచ్చే జూన్ నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తామని ప్రకటించారు. అయితే అందుకు ప్రజా భాగస్వామ్యం అవసరమని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వదిలి వెళ్లిన సుమారు 86 లక్షల టన్నుల చెత్తను తొలగించినట్లు చంద్రబాబు వివరించారు. చెత్తను సంపదగా మార్చాలనే ఉద్దేశంతో రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు

2 లో



## జగన్‌కు కేసీఆర్ బర్త్ డే విషెస్.. కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన గులాబీ బాస్!

ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ పథకం ప్రాముఖ్యతను గుర్తించి, పేదలకు మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశంతో దాని వ్యయ పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. తాము వైద్య రంగానికి అంతటి ప్రాధాన్యత ఇస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని గాలికి వదిలేసిందని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోవడంతో పేదలకు వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ, ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, ప్రజల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలకే వారు ప్రాకులాడుతున్నారని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాలు ఉధృతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, మాజీ మంత్రులు మరియు పలువురు కీలక ప్రతినిధులు పాల్గొన్నారు.

## యోగి ట్రీట్మెంట్ కావాలి.. సత్యకుమార్ షాకింగ్ కామెంట్స్

సారథ్యంలో ఏపీ అభివృద్ధి చెందిందని.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ఏపీలో ఆర్థిక విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు బైక్ ర్యాలీలు, సంతకాల పేరుతో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోటి సంతకాల పేరిట జగన్ అండ్ కో డ్రామా చేస్తున్నారని విమర్శలు చేశారు. చంద్రబాబు ఆశించిన విధంగా నవ్యాంధ్రప్రదేశ్ సాధ్యమవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## జగన్‌కు సీఎం చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి వైఎస్సార్‌సీపీని ఘోరంగా ఓడించి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ శుభాకాంక్షలు ప్రత్యేకంగా నిలిచాయి. చంద్రబాబు–జగన్ మధ్య గతంలో తీవ్రమైన రాజకీయ విభేదాలు, విమర్శలు ఉన్నప్పటికీ, ఈ సందర్భంగా మానవీయ కోణం బయటపడింది.
ఇంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా కూడా జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు పోస్ట్‌కు ఎక్స్‌లో మిశ్రమ స్పందనలు వచ్చాయి. కొందరు రాజకీయ విభేదాలు మరచి మానవత్వాన్ని ప్రదర్శించినందుకు అభినందిస్తుంటే, మరికొందరు మరొకరు జగన్ పాలనలో జరిగిన చర్యల్ని గుర్తు చేసుకుంటూ మండిపడుతున్నారు. మరోవైపు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా జగన్ జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకుంటున్నారు.

## ప్రమాదాల నియంత్రణ చర్యలు చేపట్టిన కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు మద్దినేని




**క్రైమ్ కౌంటర్ న్యూస్ , కొలిమిగుండ్ల** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల సర్కిల్ నందు మండలంలోని ప్రజలు ప్రమాదాల గురి కాకుండా ప్రమాదాల నియంత్రణ చర్యలు చేపట్టిన కొలిమిగుండ్ల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు మద్దినేని ఆదివారం కొలిమిగుండ్ల లోని జమ్ములమడుగు క్రాసింగ్ నందు ప్రమాదాల నియంత్రణ అవగాహన బోర్డును అమర్చారు మండలంలోని ప్రజలకు ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుని అవగాహన బోర్డును అమర్చి ప్రజా క్షేమం కోసం సంరక్షణ కోసం కృషి చేస్తున్న కొలిమిగుండ్ల సిఐ రమేష్ బాబు మద్దినేని మండలంలోని ప్రజలు అభినందనలు తెలుపుతూ ప్రశంసించారు

## కేంద్రాన్ని శాసించాల్సిన చంద్రబాబు దేహీ అంటున్నారు

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు (వైద్యం), డిసెంబరు 21 : తెలుగుదేశం పార్టీ ఎంపీల మీద ఆధారపడిన కేంద్ర ప్రభుత్వాన్ని శాసించాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...నిధుల కోసం కేంద్రాన్ని దేహీ అంటున్నారని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ ఎద్దేవా చేశారు. నెల్లూరులో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతిలోని అలిపిరి వద్ద బిచ్చమెత్తుకునే వారు అడుక్కున్నట్టు రాష్ట్రానికి కావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల వద్ద చంద్రబాబు అడుక్కుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రాన్ని శాసించే అధికారం ఉన్నా దాన్ని వినియోగించుకోకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పోలవరంతోపాటు పలు ప్రాజెక్టులు వ్యతిరేకిస్తోందని, అక్కడ ముఖ్యమంత్రిగా చంద్రబాబు శిష్యుడు రేవంతిరెడ్డి ఉన్నారని, సానుకూలంగా కూర్చుని మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, అణురంగాన్ని ప్రైవేట్‌పరం చేసేలా పార్లమెంట్‌లో బిల్లు పెడుతోందని విమర్శించారు. అణురంగాన్ని ప్రైవేట్‌పరమైతే చాలా ప్రమాదం చోటుచేసుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ ప?థకంలో రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసిన కేంద్రం పారిశ్రామిక వేత్తలకు రూ.25 లక్షల కోట్లు కట్టబెట్టిందన్నారు. ఎన్నికల కమిషన్ చేతిలో ఉందని దేశంలో జరిగిన ఎన్నికల్లో ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ సోమవారం ఆందోళనలు చేయనున్నట్టు తెలిపారు.

## వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు మార్గదర్శకాలు జారీ

వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. తండ్రి, తాతల నుంచి సంక్రమించిన వ్యవసాయ భూములను వాటి విభజనకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని అధికారులు చెప్తున్నారు.
అయితే హక్కుదారులు, వారసులను నిర్ధారించడం కోసం ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసినట్లు వివరిస్తున్నారు. ఇందుకోసం రిజిస్ట్రేషన్ సమయంలో కుటుంబసభ్యుల సర్టిఫికేట్ తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. అలాగే తండ్రి, తాతలకు సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రాలు, పూర్వ యజమానుల మరణ ధ్రువీకరణ పత్రాలు అందించాలి. ఇక రీసర్వే, భూ హక్కుల పుస్తకాలు ఉన్న ప్రాంతాల్లో ఎల్‌పీఎం నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయి.
ఇక స్టాంప్ డ్యూటీ విషయానికి వస్తే భూమి మార్కెట్ విలువ 10 లక్షల రూపాయల లోపు అయితే రూ.100, పది లక్షల రూపాయల కంటే ఎక్కువగా ఉంటే రూ.1000ల నామమాత్రపు రుసుం చెల్లించాలి. వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చే సమయంలో అన్ని పత్రాలను సరిచూసుకుని రావాలని అధికారులు సూచిస్తున్నారు. సందేహాల నివృత్తి కోసం సమీపంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు.
చుక్కల భూములపై అధికారుల దృష్టి
మరోవైపు నిషేధిత భూముల పెండింగ్ సమస్యలపై అధికారులు దృష్టి సారించారు. అనంతపురం జిల్లా విషయానికి వస్తే గడిచిన రెండు నెలలుగా 22ఏ నిషేధిత భూములకు చెందిన పెండింగ్ దస్త్రాలను పరిష్కారించడంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకూ మూడు విడతల్లో వేయికి పైగా ఫైళ్లను పరిష్కరించారు. తాజాగా అనంతపురం జిల్లా అధికారులు చుక్కల భూముల దస్త్రాలను పరిష్కరించడంపై ఫోకస్ పెట్టారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇలాంటి పెండింగ్ దస్త్రాలు 5822 ఉన్నట్లు తెలుస్తోంది. వీటిపై అధికారులు ప్రస్తుతం దృష్టి సారించారు. అలాగే వెబ్ ల్యాండ్‌లోని తప్పులపైనా దృష్టి సారించారు. మొత్తంగా రైతులను ఇబ్బంది పెడుతున్న ఈ మూడు సమస్యలపైనా అనంతపురం జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

## ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన.. ఇక వాటికి కూడా డబ్బులు..

చేస్తున్నట్లు వివరించారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాటికి రాష్ట్రంలోని రోడ్లపై చెత్త కనిపించకూడదని అధికారులను ఆదేశించారు.
మరోవైపు ఏపీ ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా స్వచ్ఛ రథాలను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. స్వచ్ఛ రథాల సాయంతో గ్రామాల్లోని ఇళ్ల వద్దకు వెళ్లి చెత్తను సేకరిస్తున్నారు. అలాగే చెత్తకు బదులుగా సరుకులను ఉచితంగా అందిస్తున్నారు. ఈ స్వచ్ఛరథం ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా కొన్నిచోట్ల ప్రవేశపెట్టారు. ఆయా ప్రాంతాల్లో మంచి స్పందన లభించడంతో ప్రస్తుతం 26 చోట్ల ఈ స్వచ్ఛ రథాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అవసరమైతే 100 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేసి పొడి చెత్తను సేకరిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఇక ఇళ్లల్లోని పొడి చెత్తను రోడ్లపై వేయడం మానుకోవాలని చంద్రబాబు సూచించారు. పొడిచెత్తకు కూడా డబ్బులు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. రోడ్లు కూడా మనవేననే సంగతి ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఇంట్లో చెత్తను కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చన్న చంద్రబాబు.. రాబోయే రోజుల్లో పట్టణాల్లో 5 లక్షల ఇళ్లు, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లల్లో ఇలాంటి కంపోస్ట్ తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.
మరోవైపు అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన చంద్రబాబు.. ఏపీ పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడి విద్యార్థినులతో ముచ్చటించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా పరిశీలించారు.

## బాపట్ల లోక్ సభ టీడీపీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సలగల,నక్కల రాఘవ

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** తెలుగుదేశం పార్టీ బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సలగల రాజశేఖర్ బాబు (బాపట్ల), నక్కల రాఘవలు(పర్చూరు) నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కమిటీని ప్రకటించారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు నియామకం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం బాపట్ల లోక్‌సభ పరిధిలో టీడీపీని మరింత బలోపేతం చేయడంలో కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అనుభవం, అంకితభావంతో పనిచేసే నాయకులుగా సలగల, నక్కల రాఘవలు పార్టీకి మరింత ప్రజాబలం చేకూరుస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ముఖ్యంగా బాపట్ల లోక్‌సభ నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి ఈ నియామకాలు దోహదపడతాయని ఆయన అన్నారు. పార్టీ ఆశయాలు, విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు విజయవంతమవుతారని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు. కష్టపడి పనిచేసిన వారికి తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. బీసీ నేతకు సముచితస్థానం పర్చూరు నియోజకవర్గం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన రాఘవకు సముచిత స్థానం లభించింది. పర్చూరు నియోజకవర్గ చిన్నగంజాం మండలం కడవకుదురు చెందిన రాఘవ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరికి రాఘవ అత్యంత సన్నిహితుడు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ యాదవ సాధికార కన్వీనర్ గా ఉన్నారు.

## అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కంబాల



**గోకవరం డిశంబర్ 22 క్రైమ్ కౌంటర్ ప్రతినిధి:** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతిని పురస్కరించుకొని, ఏపీ వ్యాప్తంగా నిర్వహిస్తున్న అటల్–మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఆదివారం కాకినాడలో త్రి లైట్స్ సెంటర్ నిర్వహించిన అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన పిలుపు మేరకు రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల నుంచి పది బస్సుల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు. కాకినాడ బయలుదేరి వెళుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడకు వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ని కంబాల శ్రీనివాసరావు పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి వెళ్లి, స్వామి వారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అటల్ మోదీ సూపర్ పాలన యాత్రలో పాల్గొని, వాజ్ పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు.



## మల్లిక స్పైన్ సెంటర్‌కు 3 జాతీయ అవార్డులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్):** గుంటూరు మెడికల్, డిసెంబరు 21: గుంటూరులోని మల్లిక స్పైన్ సెంటర్ చీఫ్ స్పైన్ సర్జన్ డాక్టర్ జె నరేష్ బాబు, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 70వ వార్షిక జాతీయ సదస్సులో మూడు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఎముకలు, కీళ్ల వైద్య రంగంలో చేసిన వినూత్న పరిశోధనలకు హెచ్‌కేటీ రజా గోల్డ్ మెడల్–2024, ఎస్‌పీ మండల్ గోల్డ్ మెడల్–2025, ఐవోఏ గోల్డెన్ జూబ్లీ ఒరేషన్ అవార్డు–2025లు కైవసం చేసుకున్నారు. వెన్ను నొప్పితో బాధపడే వారిలో ఎవరికి ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ సరైనది? అనే అంశంపై చేసిన వినూత్న పరిశోధనకు గాను ఆయనకు హెచ్‌కేటీ రజా గోల్డ్ మెడల్–2024 లభించింది. గువాహటీలోని సరుసజాయ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఐవోఏ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఇన్నోవేటివ్, రేషనల్ ఆర్థోపెడిక్స్ విభాగంలో రోజువారీ జీవన శైలి కార్యకలాపాలు లంబార్ డిస్క్ ఆరోగ్యం, అరుగుదల, నడుము నొప్పిపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించిన పరిశోధనకుగాను ఎస్‌పీ మండల్ గోల్డ్ మెడల్–2025 వరించింది. ఈ అవార్డును 2026లో అహ్మదాబాద్‌లో జరిగే వార్షిక సదస్సులో ప్రదానం చేయనున్నారు. సర్వైకల్ స్పాండిలైటిస్, తద్వారా వచ్చే నరాలపై ఒత్తిడి గురించి జరిపిన పరిశోధనకుగాను ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యున్నత గౌరవంగా భావించే గోల్డెన్ జూబ్లీ ఒరేషన్ అవార్డు–2025ను గెలుచుకున్నారు.

# నూతన వస్త్ర బహుకరణలో ఎమ్మెల్యే సతీమణి లావణ్య





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** గుంటూరులోని శ్రీ కన్వెన్షన్ లో జరిగిన అమరావతి తెలుగుదేశం పార్టీ నాయకులు చేకూరి జాజిబాబు మనుమరాలి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య ఈ సందర్భంగా చిన్నారికి ఆశీస్సులు అందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రవీణ్ తోడల్లుడు భాష్యం శంకర్ సతీమణి చందన బంధువులు తదితరులు పాల్గొన్నారు

# పోలియో రహిత సమాజాన్ని సాధిద్దాం -నందిగాం ఆశీర్వాదం





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అచ్చంపేట న్యూస్ :** అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి... పోలియో రహిత భారత్ కు మన వంతు బాధ్యత నిర్వహిద్దామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధి  మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగనవాడి టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# వై యస్ ఆర్ సీపీ లో చేరిన అమరావతి టిడిపి నాయకులు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ షమీముల్లా, షేక్ షారుఖ్, షేక్ జరీనా, షేక్ షాజాది, షేక్ మీరాబీలకు నంబూరు శంకరరావు వై యస్ ఆర్ సీపీ కండువా వేసి స్వాగతం పలికారు. శంకరరావు మాట్లాడుతూ అత్యధిక సీట్లతో అధికారం సాధించాం అనే అహంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని ప్రజలందరూ గమనిస్తున్నారని మళ్ళీ జగనన్న ప్రజా సంక్షేమ పాలన త్వరలో వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాలన చూసి కూటమి నాయకులే అసంతృప్తితో ఉన్నారని త్వరలో వైసీపీ కి క్యూ కడతారని తెలిపారు.

# మారింది ప్రభుత్వమే ప్రజల గుండెల్లో జగనన్నది సుస్థిర స్థానం నంబూరు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** మారింది ప్రభుత్వమేనని ప్రజల హృదయాలలో జగనన్న స్థానం అని పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆదివారం అన్నారు పాలనాపరమైన సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్ర స్థితిగతులు మార్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక దార్శనికుడని చెప్పారు .వై యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అమరావతి మండలం ధరణికోట గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. రాష్ట్రంలో ఏ పల్లెకు వెళ్లినా ఆయన ముద్ర కనిపిస్తుందని, ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిటకు తెచ్చిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారన్నారు.

# సరళమైన చట్టాలతోనే దేశాభివృద్ధి సాధ్యమన్న నిర్మలా సీతారామన్

**డిసెంబర్ 21 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారతదేశాన్ని 'వికసిత భారత్'గా మార్చే ప్రక్రియను వేగవంతం చేయాలంటే సరళమైన చట్టాలు, నమ్మకంపై ఆధారపడిన పాలన చాలా కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యాపార విధానాలను సులభతరం చేయడం, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారానే సమ్మిళిత వృద్ధి సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు.కర్ణాటకలోని విజయనగర జిల్లా హంపిలో ఆదివారం జరిగిన కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖల 'చింతన్ శిబిర్'లో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో రెండు మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, సీబీడీటీ, సీబీఐసీ చైర్మన్లు, ముఖ్య ఆర్థిక సలహాదారు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రస్తుతం ఉన్న సంక్లిష్టమైన చట్టాలను సరళతరం చేయాలని, ప్రజలు, సంస్థలపై అనుమానంతో కాకుండా నమ్మకంతో కూడిన పాలన అందించాలని మంత్రి సూచించారు. పన్ను ఎగవేతలను గుర్తించడం, విధాన నిర్ణయాల్లో పారదర్శకత పెంచడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై కూడా ఈ శిబిర్‌లో చర్చించారు.విజయనగర సామ్రాజ్యం సాధించిన విజయాలను గుర్తుచేస్తూనే, ప్రస్తుత అభివృద్ధి సవాళ్లను ఎదుర్కోవాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరిచి, దేశ ఆర్థిక ప్రగతికి అవసరమైన సంస్కరణలను వేగంగా అమలు చేయడమే ఈ చర్చల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యం

### జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యమని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. ఆదివారం పెదకూరపాడు నాగమల్లేశ్వరస్వామి ఆలయం వద్ద లగడపాడు బస్టాప్లో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పెదకూరపాడు సీహెచ్సీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ తో కలసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమన్నారు. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

## లయన్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన..

### కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే....??



**పామిడి, క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 21 రిపోర్టర్ సి. రాము :** పామిడి పట్టణంలోని స్థానిక భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు 21/12/25 (ఆదివారం) పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు , శంకర కంటి ఆసుపత్రి ( బెంగుళూరు ) కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజలి ,జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి తెలియజేసారు. బ్యాక్టీరియా, వైరస్,ఫంగస్, సూక్ష్మ క్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాలని తెలియజేశారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు వాటిని చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు.పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమిత్కర్ రఘువీర్, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్ జయరాం రావు %ు=జూూాఖ=జు=%. శిక్షావలి మాట్లాడుతూ %ౌ%..కళ్ళు మానవునికి దేవుడిచ్చిన అత్యంత బహుమతి అని అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుంటే ఎవరి పనులు వారే చూసుకోగలరని వ్యాఖ్యానించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజలి కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120 మందిని పరీక్షించి అందులో 40 మందిని కంటి ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ రక్షణ కొరకు ప్రజలకు మొక్కలను పంపిణీ చేయడం జరిగినది .ఈ వైద్య శిబిరం నందు మానవ హక్కుల కమిషన్, పర్యావరణ
పరిరక్షణ దక్షిణ భారత సెక్రటరీ ఆవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్న డాక్టర్ పుష్పలత,!!



**పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ డిసెంబర్ 21 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, చెందిన ఎంపీపీ శ్రీదేవి డాక్టర్ పుష్పలత,పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పుష్పలత,మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు వయస్సున్న సుమారు 54 లక్షల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలియో రహిత సమాజం కోసం తల్లి దండ్రులు అందరూ తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ సందర్భంగాడాక్టర్ పుష్పలత ఎంపీపీ శ్రీదేవి చేతుల మీదుగా పోలియో చుక్కలను వేయడం జరిగింది.

## ఉచిత మెగా వైద్య శిబిరం: ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి** పేదల ఆరోగ్యమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారు అన్నారు. ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఆదివారం అంజిరెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జీవీ గారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని, నియోజకవర్గంలో వైద్య సదుపాయాల మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు గుంజా గంగారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బెల్లంకొండ న్యూస్ :** బెల్లంకొండ మండల చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు రెండు పోలియో చుక్కలు బలమన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగారావు బృందం ఏసు పాదం, నితీష్, మణికంఠ, తమ్మిశెట్టి, వెంకటగిరి , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ ప్రజా సంక్షేమ రాజ్యం రావాలి నంబూరు శంకర్రావు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదివారం పాల్గొన్నారు

ప్రజలకు ఇచ్చిన మాటను, ఇచ్చిన హామీని ఎంతటి కష్టం అయిన నెరవేర్చే దిశాలి మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులతో ఆనందాన్ని పంచుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే ముఖ్యంగా పని చేసిన ప్రజానాయకుడుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న రెడ్ బుక్ రాజ్యం పోయి మళ్ళీ మన జగనన్న ప్రజా సంక్షేమ పాలన రావాలని కోరారు. కరోనతో ప్రపంచం మొత్తం అతలాకుతలం అయిన ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి పేద ప్రజల గుండెల్లో జనహృదయ నేతగా నిలిచిన నాయకుడు వై యస్ జగన్మోహన్

అని అన్నారు. అనంతరం అమరావతి గ్రామంలోని (సిహెచ్సి) కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగుల కోసం ఏర్పాటు చేసిన పండ్లు, బ్రేడ్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెదకూరపాడు గ్రామంలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామంలోని ముస్లిం కాలనీ, మరియు ఎస్సీ కాలనీలలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు ముందుగా శంకర్రావు కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాలలో నాయకులు బెల్లంకొండ మీరయ్య, చిత్తడు బాజీ, చోట బాజీ బాయ్ ,సినిమా హాల్ బాజీ, ఇమ్రాన్, ఇర్ఫాన్, షారుక్ ఖాన్, లాయర్ కంచర్ల బాబురావు, యెహోను, అచ్యుతరావు, సాతులూరి రాజు, శేషు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పల్నాడు జిల్లాలో సెమి క్రిస్మస్ వేడుకలు- బిషప్ జయప్రకాష్





**క్రైమ్ కౌంట్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పల్నాడులో జిల్లామైనార్టీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ హానర్ బుల్. చీఫ్ అడ్వైజర్ అండ్. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఫౌండర్అండ్ ప్రెసిడెంట్ బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట వారి అధ్యక్షతలో. ప్రభుత్వ హై టి సెమీ క్రిస్మస్ వేడుకలు.వేదిక: గుర్రం జాషువా మీటింగ్ హాల్ కలెక్టరేట్ కాంపౌండ్ పల్నాడు జిల్లా నరసరావుపేటలో.ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా.గౌరవ.పల్నాడు జిల్లా కలెక్టర్ గౌరవనీయులు కృత్తికా శుక్ల పాల్గొని గ్రీటింగ్ తెలియజేసారు. అలాగే. గౌరవ అతిథిగా గురజాల మాజీ శాసనసభ్యులు.టీ.టీ.డి. బోర్డు సభ్యులు. గౌరవనీయులు జంగా కృష్ణమూర్తి గారు క్రిస్మస్ ఉద్దేశించి గ్రీటింగ్స్ తెలియజేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ. డిప్యూటీ కలెక్టర్.డి. ఎం. డబ్లెవ్. గౌరవ. పార్థసారథి.డిస్టిక్. డి.ఆర్. ఓ. గౌరవ మురళి పాల్గొన్నారు మరియు.ఏ. పి.యు.పి.యఫ్ జనరల్ సెక్రెటరీ.రెవ:జి. ప్రకాష్.ఏ.పి. యు.పి. యఫ్. ఎగ్జిక్యూటివ్ చీఫ్ ఆఫీసర్. డాక్టర్ శ్రీనివాసరావు వడ్లమూడి. ప్రాఫిట్. కె.ఏలియా.ఏ. పి. యు. పి. యఫ్. లీడర్లు. రెవ. బత్తుల ఆంద్రోన్. రెవ. ఆదూరి మాణిక్యరావు.రెవ: అమృత పూడియెహోషువ.బిషప్.పేరం . రెవ. కాల్వ యేసు పాదం.రెవ : శిఖ ఆదాం. రెవ. నతానేయులు. రెవ. జయ బాబు.బిషప్: పిల్లి రత్నం.రెవ : కట్ట రవీంద్రబాబు.రెవ. బి. యస్. రావు. రెవ. తిమోతి. రెవ. సుబ్బారెడ్డి. రెవ. ఆర్చి రావు. రెవ. అబ్రహం. ప్రజాప్రతినిధులు నాయకులు జిల్లాలోని మండలాలనుండి.పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్లు సెక్రెటరీలు. ట్రెజరర్లు. పాల్గొని ప్రభుత్వాల కొరకు రాష్ట్ర ప్రజల కొరకు దేశం కొరకు ప్రార్ధనలు చేశారు. జిల్లావ్యాప్తంగా సేవకులు. సేవకురాళ్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్.అండ్ పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్.ఫౌండర్అండ్ ప్రెసిడెంట్. మల్లాడు జిల్లాలోని సేవకులందరి తరపున. సేవలో ఎదుర్కొంటున్న సమస్యలను. గౌరవ కలెక్టర్ కి వినతిపత్రం అందజేసారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తమ వంతుగా సహకారం అందిస్తామని తెలియజేశారు.

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com